RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
శనివారం 16 ఆగస్టు 2025 quicktodaynews.com






## అలరించిన కొండపాక

# విద్యార్థుల నృత్య ప్రదర్శన

### జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం

**కొండపాక, ఆగస్టు15 (క్విక్ టుడే న్యూస్):**

79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు చేశారు. అందులో భాగంగా కొండపాక బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు చేసిన స్వాగత నృత్యానికి పలువురి ప్రశంశలు లభించాయి. జిల్లా స్థాయిలో నిర్వహించిన వివిధ ప్రదర్శనలలో ప్రథమ బహుమతి లభించింది. జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు బహుమతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విటల్ నాయక్ కి అందించారు. జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్, సిపి అనురాధ, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి గార్లు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అందించిన సహకారంతో విద్యార్థుల కృషికి లభించిన బహుమతని, తమ పాఠశాలకు ప్రథమ బహుమతి రావడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రఘువర్ధన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కనకయ్య, సత్యలక్ష్మి, శంకర్ గౌడ్, సంయుద్దీన్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



















